:: "శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 30.05.2022 ::

:: గానం :- " పద్మభూషణ్ " డా॥ నూకల చినసత్యనారాయణ, ప్రముఖ కర్నాటక సంగీత విద్వాంసులు ::

**01.** పల్లవి : ఇప్పుడిటు కలగంటి ఎల్ల లోకములకు । అప్పడగు తిరు వేంకటాద్రీశుఁ గంటి ॥
ఇప్పుడిటు కలగంటి ఎల్ల లోకములకు । అప్పడగు తిరు వేంకటాద్రీశుఁ గంటి ॥
॥ ఇప్పుడిటు ॥

**02.** చరణం :
అతిశయంబైన శేషాద్రి శిఖరము గంటి । ప్రతిలేని గోపుర ప్రభలు కనుగొంటి ।
శతకోటి సూర్య తేజములు వెలుఁగఁగఁ గంటి । చతురాస్యుఁ బొడగంటి చయ్యన మేల్కొంటి ॥
॥ ఇప్పుడిటు ॥

**03.** చరణం :
కనకరత్న కవాట కాంతులిరుగడఁ గంటి । ఘనమైన దీప సంఘములు కనుగొంటి ।
అనుపమ మణిమయమగు కిరీటము గంటి । కనకాంబరము గంటి గ్రక్కన మేల్కొంటి ॥
॥ ఇప్పుడిటు ॥

**03.** చరణం :
అరుదైన శంఖ చక్రాదులిరుగడఁ గంటి । సరిలేని అభయ హస్తమును కనుగొంటి ।
తిరు వేంకటాచలాధిపునిఁ జూడఁగఁ గంటి । హరిఁగంటి గురుఁగంటి అంతట మేల్కొంటి ॥
॥ ఇప్పుడిటు ॥

- - -